క్లుప్తంగా

దుకాణాల తొలగింపుపై వాగ్వాదం



మున్సిపల్ అధికారులు, సిబ్బందితో దుకాణాదారుల వాగ్వాదం

జమ్మికుంట: పాత కూరగాయల మార్కెట్‌లోని దుకాణాలను మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు సోమవారం తొలగిస్తున్న క్రమంలో అధికారులు, సిబ్బంది, దుకాణాల నిర్వాహకులకు వాగ్వాదం జరిగింది. మార్కెట్ భవనం కాలం చెల్లిందని, మున్సిపల్ పాలకవర్గం సూచన మేరకు తొలగింపు చేపట్టి, పాత వ్యవసాయ మార్కెట్‌లో నూతనంగా రూ.1.40 కోట్లతో నిర్మించిన రైతుబజార్‌లో హోల్‌సెల్, రిటైల్ కూరగాయల వ్యాపారులకు స్థలాలు కేటాయించారు. కొందరు కాంగ్రెస్ నాయకులు ఇటీవల పాత కూరగాయల మార్కెట్‌లో రిటైల్ అమ్మకాలు, రెండు మార్కెట్ల నిర్వహణ చేసుకోవచ్చని మంత్రి పొన్నం ప్రభాకర్, హుజూరాబాద్ నియోజకవర్గం ఇన్‌చార్జి ప్రణవ్, కాంగ్రెస్ కౌన్సిలర్లు తెలిపారని ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తొలగిస్తున్నారని దుకాణాదారులు గొడవకు దిగారు. పరదాలను తొలగించి, ఒక్క రోజు సమయం కేటాయించి, స్వచ్ఛందంగా రైతు బజార్ మార్కెట్‌కు తరలివెళ్లాలని మున్సిపల్ అధికారులు వ్యాపారులకు సూచించినట్లు తెలిపారు.

పేద విద్యార్థులను ఆదుకోవాలి



కొత్త కార్యవర్గాన్ని ప్రకటిస్తున్న నాయకులు

చొప్పదండి: పేద రెడ్డి విద్యార్థులను ఆదుకొనేందుకు విదేశీ విద్యానిధి పథకం కింద ఒక్కొక్కరికి రూ. 25 లక్షలు అందించాలని రెడ్డి జేఏసీ ఉత్తర తెలంగాణ అధ్యక్షుడు పెండ్యాల రాంరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. పట్టణ కేంద్రంలో చొప్పదండి రెడ్డి జేఏసీ కమిటీని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. రెడ్డిలపై జరుగుతున్న కుట్ర, కుతంత్రాలను ఎదుర్కొనేందుకు కమిటీల ద్వారా చైతన్యం నింపుతున్నామని, రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి పేదలను ఆదుకోవాలని కోరారు. అనంతరం రెడ్డి జేఏసీ మండల కమిటీ అధ్యక్షుడిగా రూపిరెడ్డి సైకిలాబ్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా కంకణాల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గుర్రం రాజశేఖర్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడిగా చింతల వెంకట్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కేతిరెడ్డి మణిశంకర్‌రెడ్డి, కోఆర్డినేటర్‌గా సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడిగా గుర్రం సమరసింహారెడ్డి, యూత్ ఉపాధ్యక్షుడిగా గుర్రాల కరుణాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శిగా వెల్మ ఎవన్‌రెడ్డిని నియమించినట్టు జిల్లా రెడ్డి జేఏసీ అధ్యక్షుడు జున్నుతుల రాజారెడ్డి తెలిపారు. గుర్రం దామోదర్ రెడ్డి, వెల్మ రఘుపతిరెడ్డి, ఏనుగు చుక్కరెడ్డి, నందిరెడ్డి, రాజేందర్ రెడ్డి, కొమురెళ్ళి రెడ్డి, రమణారెడి పాల్గొన్నారు.

ఐక్యతతో ముందుకు సాగాలి

గన్నేరువరం: రెడ్డీలు ఐక్యతతో సమస్యల సాధనకు ముందుకు సాగాలని రాష్ట్ర రెడ్డి ఐక్యవేదిక అసోసియేట్ అధ్యక్షుడు భూంపల్లి రాఘవరెడ్డి అన్నారు. మండలంలోని గుండ్లపల్లి కళ్యాణ మండపంలో సోమవారం జరిగిన రెడ్డి ఐక్యవేదిక సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పేద రెడ్డీలకు ప్రత్యేక అవకాశాలకు కల్పించి, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వాలు తోడ్పాడాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, మీడియా సెల్ జిల్లా కన్వీనర్ శ్రీనివాస్‌రెడ్డి, అనంతరెడ్డి, మల్లారెడ్డి, బలరాం రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, స్వామిరెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

దీపావళి సంబురాలు



హుజూరాబాద్‌రూరల్: తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 2న నేషనల్ సన్‌యాట్-సేన్ విశ్వవిద్యాలయం సహకారంతో తైవాన్‌లోని కాషాంగ్ పట్టణంలో దీపావళి ఘనంగా నిర్వహించామని హుజూరాబాద్ ప్రాంతానికి చెందిన అసోసియేషన్ కార్యవర్గ సభ్యుడు కామని సత్యం తెలిపారు. తైవాన్‌కు చెందిన సుమారు 200 మంది పాల్గొన్నారని, అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించామని ముఖ్య అతిథులుగా ఇండియా తైపీ అసోసియేషన్ నుంచి అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్, స్వర్ణయాదవ్, అతిథులుగా ప్రొఫెసర్లు మింగ్-షువన్ లీ, చాయ్-లిన్ కావ్,చువా-చిన్ వ్యాన్గ్ పాల్గొన్నారని తెలిపారు. కార్యవర్గ సభ్యులు మనోజ్, రామకృష్ణ కిషోర్, చంద్రశేఖర్, శైలజ, ఏడుకొండలు, ప్రశాంతి, రఘునాథ్, రాజదీప్ నాయక్, అంజలి, ముకేశ్ , యోగపాల్, నాగతేజ, నాగార్జున, పవన్, ధనశేఖర్, సంధ్య, హేమంత్, వంశీ, హర్ష పాల్గొన్నారు.

తలుపులు తెరుచుకునేనా..?

- శంకరపట్నం మండలంలో కొత్తగా మూడు జీపీలు
- ఆయా గ్రామాల్లో మూతపడిన పాఠశాలలు
- ప్రైవేటు స్కూళ్లకు విద్యార్థుల పరుగులు



మూతపడిన అంబేడ్కర్‌నగర్ ప్రభుత్వ పాఠశాల

శంకరపట్నం: మండలంలో మూడు కొత్త గ్రామ పంచాయతీలు ఏర్పడుతున్నప్పటికీ రెండు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను విద్యాశాఖ అధికారులు మూసివేశారు. మొలంగూర్ జీపీ అనుబంధ గ్రామం మక్తను గతంలో కొత్త పంచాయతీగా ఏర్పాటు చేయడంతో ప్రభుత్వ పాఠశాల తరగతి గదిలోనే జీపీ కొనసాగుతోంది. నల్లవెంకయ్యపల్లి, గుడాటిపల్లి గ్రామాలను అధికారులు గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేశారు. గుడాటిపల్లిలో గత విద్యాసంవత్సరంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను విద్యాశాఖ అధికారులు మూసివేశారు. నల్లవెంకయ్యపల్లి అనుబంధ గ్రామాన్ని నూతన జీపీగా చేసినప్పటికీ ఇక్కడ పాఠశాల ప్రాంతం మొలంగూర్ జీపీ పరిధిలో ఉంది.

శిథిలావస్థలో పాఠశాల భవనాలు

గద్దపాక అంబేడ్కర్‌నగర్‌లో 30 ఏళ్ల క్రితం అప్పటి కమలాపూర్ ఎమ్మెల్యే ముద్దసాని దామోదరెడ్డి నిధులు మంజూరు చేసి ప్రభుత్వ పాఠశాలను నిర్మించారు. ప్రస్తుతం శిథిలావస్థకు చేరింది. ఐదేళ్లకుపైగా పాఠశాల మూతపడగా అంగన్‌వాడీ కేంద్రం నిర్వహిస్తున్నారు. అంబేడ్కర్‌నగర్‌లో ఎస్సీ సామాజిక వర్గం ఉండటంతో పాఠశాల మూతపడడంతో విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్తున్నారు. గుడాటిపల్లిలో సైతం విద్యార్థులు ప్రైవేట్ స్కూళ్ల బాటపట్టారు.

స్కూళ్లను తెరిపించాలి



గద్దపాక జీపీలోని ఎస్సీ కాలనీని అధికారులు అంబేడ్కర్ నగర్ పేరిట కొత్త జీపీ చేశారు. పేదరికంతో మగ్గుతున్నం మా పిల్లలను ప్రైవేట్ స్కూల్లో చదివించే స్థోమత లేకున్నప్పటికీ ప్రభుత్వ పాఠశాల మూతపడడంతో ప్రైవేట్ పాఠశాలకు పంపిస్తున్నారు. ప్రభుత్వం మూతపడిన పాఠశాలను తెరిపించాలి.

– యెమునూరి ప్రశాంత్, అంబేడ్కర్‌నగర్

పట్టించుకోవడంలేదు



గ్రామ పంచాయతీ అవుతుందన్న సంతోషం ఉన్నా.. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఏడాది క్రితం మూతపడడంతో ఎటూ పాలుపోని పరిస్థితి నెలకొంది. గ్రామానికి చెందిన విద్యార్థులు నిత్యం వ్యాన్లలో ప్రైవేట్ పాఠశాలలకు పోతున్నా... ఏ ఒక్క అధికారి పట్టించుకోవడం లేదు. వెంటనే పాఠశాలను పునఃప్రారంచాలి.

– బోద తిరుపతిరెడ్డి, గుడాటిపల్లి

అందుబాటులోకి తీసుకొస్తాం

గుడాటిపల్లి, అంబేడ్కర్‌నగర్ జీపీలుగా ఏర్పడినందున మూతపడిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను తెరిపిస్తాం. ప్రక్రియ త్వరలో చేపట్టి విద్యార్థులకు ప్రభుత్వ బడులను అందుబాటులోకి తీసుకొస్తాం. కొత్తగా ఏర్పాడుతున్న గ్రామ పంచాయతీలో ప్రభుత్వ పాఠశాల ఉండే విధంగా చర్యలు తీసుకుంటాం.

– కృష్ణప్రసాద్, ఎంపీడీవో

సీసీఐ కొనుగోలు కేంద్రం ప్రారంభం



కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి/రామడుగు: పత్తి రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న సీసీఐ(కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కోరారు. రామడుగు మండలం వెలిచాల గ్రామ పరిధి కావేరి కాటన్ జిన్నింగ్ మిల్లు, చొప్పదండి మండలం రుక్మాపూర్ శివారులోని జిన్నింగ్ మిల్లుల్లో ఏర్పాటు చేసిన కేంద్రాలను సోమవారం ప్రారంభించారు. రైతులు నాణ్యమైన పత్తి తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. డీసీఎంఎస్‌ర, ప్యాక్స్ ఆధ్వర్యంలోని కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. వెదురుగట్టులో తాడిచెట్టుపై నుంచి పడిన గీత కార్మికుడు మడ్డి లచ్చయ్యను, భూపాలపట్నంలో ఎనగందుల కుమార్‌ను పరామర్శించి రూ.ఐదువేల చొప్పున అందించారు. కార్యక్రమంలో గోపాల్‌రావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల, మాజీ ఎంపీపీలు వీర్ల నర్సింగరావు, జవ్వాజీ హరీశ్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పులి ఆంజనేయులుగౌడ్, మిల్లు యాజమాని రమేశ్, సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాల్గొన్నారు. ఏఎంసీ చైర్మన్ కొత్తూరి మహేశ్, మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పెరుమాండ్ల గంగయ్యా గౌడ్, కొట్టె అశోక్, ముద్దం తిరుపతిగౌడ్, మునిగాల సుధాకర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌కో అధికారుల 'పొలం బాట'



శంకరపట్నం: మండలంలోని కొత్తగట్టు, మొలంగూర్ గ్రామాల్లో సోమవారం ట్రాన్స్‌కో అధికారులు పొలంబాట పట్టారు. ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్, సర్వీస్‌వైర్లు ఇతర విద్యుత్ సమస్యలు ఏర్పడితే సిబ్బందికి సమాచారం అందించాలని టెక్నికల్ డీఈ విజేందర్‌రెడ్డి రైతులకు సూచించారు. 15 ఏళ్లు దాటితే సర్వీస్ వైర్ మార్చాలన్నారు. వ్యవసాయ భూముల్లో ఎర్త్ వైర్ తెగిపోతే సమాచారం అందించాలని, సిబ్బంది పరిశీలించి మరమ్మతు చేపడతారని తెలిపారు. ఏడీ శ్రీనివాస్, ఏఈ రఘు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

బాలల హక్కులపై అవగాహన



మాట్లాడుతున్న కమిషన్ సభ్యురాలు శోభారాణి

రామడుగు: మండలంలోని మోడల్ స్కూల్, వెదిర గ్రామ పరిధి కస్తూర్బాగాంధీ పాఠశాలలో సోమవారం రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆధ్వర్యంలో బాలల హక్కులపై అవగాహన సమావేశం జరిగింది. కమిషన్ మెంబర్ శోభారాణి మాట్లాడుతూ.. చిన్నారులు హక్కులను సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ ధనలక్ష్మీ, డీఈవో జనార్దన్‌రావు, సీడబ్ల్యుసీ సభ్యులు రేండ్ల కళింగశేఖర్, గర్ల్స్ చైల్డ్ డెవలప్‌మెంట్ అధికారి కృపారాణి, సమగ్ర బాలల పరిరక్షణ ఆధికారి కవితాదేవి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మనోజ్, కేజీబీవీ ప్రిన్సిపాల్ కవిత, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి పంపిణీ



శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినులకు సోమవారం గంగిశెట్టి మధురమ్మ ట్రస్ట్ నిర్వాహకుడు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఎస్సెస్సీ, ఇంటర్ చదువుతున్న వంది మందికి అందజేశామని నిర్వాహకుడు గంగిశెట్టి జగదీశ్వర్ తెలిపారు.



మానకొండూర్: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట రోడ్డుకు ఇరువైపులా అధికారులు మొక్కలు నాటారు. కానీ మొక్కల సంరక్షణ కోసం ట్రీగార్డు వంటి చర్యలు తీసుకోకపోవడంతో పశువులకు ఆహారంగా మారుతున్నాయని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు మొక్కల సంక్షణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
రేవంత్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి, మానకొండూర్, సెల్ నం 9885161773

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9848408781, 8790144227, 9393557752

సర్వే పకడ్బందీగా నిర్వహించాలి



మానకొండూర్: మాట్లాడుతున్న డీఆర్‌డీవో శ్రీధర్

గంగాధర: గ్రామాల్లో ఈ నెల ఆరో తేది నుంచి నిర్వహించే సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా పరిషత్ సీఈవో, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సర్వేలో పాల్గొనే సూపర్‌వైజర్లు, ఎన్యూమరేటర్లకు సర్వే విధానంపై అవగాహన కల్పించారు. సర్వేలో అన్ని వివరాలను నమోదు చేయాలని, సర్వేపై ప్రజలకు అనుమానాలుంటే నివృత్తి చేయాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో దమ్మని రాము,ఎంపీవో జనార్దన్‌రెడ్డి, ఎఎస్‌వో చిన్నయ్య, శిక్షకులు సంపత్‌కుమార్, రమేశ్ సిబ్బంది పాల్గొన్నారు.

రామడుగు: సర్వే నిర్వహించే సిబ్బందికి మండల కేంద్రంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణాధికారి మండల ప్రేమ్‌చంద్రారెడ్డి శిక్షణ తరగతులను నిర్వహించారు. ఎంపీడీవో రాజేశ్వరీ, ఎంపీవో శ్రావణ్‌కుమార్, పశువైద్యాధికారి అనిల్‌కుమార్ రెడ్డి, ఇతరశాఖల అధికారులు పాల్గొన్నారు.

మానకొండూర్: సర్వేను పకడ్బంధుబుగా నిర్వహించాలని డీఆర్‌డీవో శ్రీదర్ సూచించారు. మానకొండూర్‌లోని రైతువేదికలో సర్వేపై ఎన్యుమనేటర్స్, సూపర్‌వైజర్‌లకు శిక్షణ నిర్వహించారు. తహసీల్దార్ రాజేశ్వరీ, ఎంపీడీవో వరలక్ష్మీ, మండల విద్యాధికారి మధుసుదనాచారి, సూపర్‌వైజర్స్, ఎన్యుమనేటర్స్, శిక్షకులు పాల్గొన్నారు.

చిగురుమామిడి: ఎన్యూమరేటర్లు క్రమపద్ధతిలో వివరాలు నమోదు చేయాలని మండల విద్యాధికారి పావని తెలిపారు. చిగురుమామిడిలోని రైతు వేదికలో ఎంపీడీఓ మధుసూదన్‌తో కలిసి ఎన్యూరేటర్ల శిక్షణలో పాల్గొన్నారు.

గన్నేరువరం: గన్నేరువరం రైతువేదికలో ఎన్యుమారెటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి రామాంజనేయ చారి, తహసీల్దార్ నరేందర్, ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాస్, మాస్టర్ ట్రైనర్ శ్రీధర్, సూపర్‌వైజర్లు, పంచాయతీ కార్యదర్శులు, టీచర్లు, ఐకేపీ సీసీలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఇల్లందకుంట: సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని తహసీల్దార్ రాణి అన్నారు.

శంకరపట్నం: సర్వే పారదర్శకంగా చేయాలని మాస్టర్ ట్రైనర్ అమరేందర్‌రెడ్డి ప్రాథమిక పాఠశాల టీచర్లకు సూచించారు. ఈ నెల 6 నుంచి 9వరకు ఇళ్లకు స్టిక్కర్లు వేయాలన్నారు. 30వ తేదీలోపు సర్వే చేయాలన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరించాలని వినతి



హుజూరాబాద్ తహసీల్దార్ కనకయ్యకు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

సాక్షి నెట్‌వర్క్: చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్ నియోజకవర్గాల్లోని ఆయా మండలాల తహసీల్దార్లకు బీజేపీ నాయకులు సోమవారం వినతిపత్రాలు అందించారు. కొనుగోలు కేంద్రాల్లో వెంటనే ధాన్యం సేకరించాలని విన్నవించారు. రూ.ఐదువందల బోనస్ చెల్లించాలని, ఎన్నికల హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కొనుగోళ్ల కేంద్రాల్లో టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలన్నారు.

సంక్షిప్త వార్తలు

● మహాపాదయాత్రను విజయవంతం చేయండి

మానకొండూర్: తెలంగాణ ఉద్యమకారుల మహాపాదయాత్రను విజయవంతం చేయాలని, ఉద్యమకారుడు, ఆహార భద్రత కమిషన్ సభ్యుడు ఓరుగంటి ఆనంద్ పిలుపునిచ్చారు. మానకొండూరులోని పద్మావతి కల్యాణ మండపంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఉద్యమకారుల ఆశయాలు నెరవేరాలని, ఈ నెల 27, 28వ తేదీల్లో పాదయాత్రను కరీంనగర్‌లోని అమరవీరుల స్థూపం నుంచి ప్రారంభిస్తామని, రెండో రోజు వేములవాడ రాజన్నకు మొక్కులు ఉంటాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులు పాల్గొంటారని, ఉద్యమకారులకు గుర్తింపు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలోని ఉద్యమకారులు పార్టీలకు అతీతంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కరీంనగర్ జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామి మాట్లాడుతూ...ఉద్యమకారులను గుర్తించిన ప్రభుత్వం హామీలను అమలు చేయాలని కోరారు.

● జ్ఞాపిక అందజేత

జమ్మికుంట: పట్టణానికి చెందిన ఐత సమ్మయ్య ఇటీవల మృతిచెందాడు. కుటుంబ సభ్యులు మృతుడి నేత్రదానానికి అంగీకరించారు. ఈసందర్భంగా సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు సోమవారం నిర్వహించిన సంస్మరణ సభలో నేత్రదానంపై మృతుడి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సమ్మయ్య కుటుంబ సభ్యులకు నేత్రదానం జ్ఞాపిక అందజేశారు.

● ముందస్తు అరెస్ట్

జమ్మికుంట: పెండింగ్ బిల్లుల విడుదల కోసం హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న ధర్నాకు తరలివెళ్తున్న మాజీ సర్పంచులను సోమవారం పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు.

చిగురుమామిడి: మండలంలోని ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లను పోలీసులు ముందుస్తుగా అరెస్టు చేశారు. సొంత పూచికత్తుపై విడుదల చేశామని ఎస్సై బి రాజేశ్ తెలిపారు.

● బస్సును పునరుద్ధరించండి

గన్నేరువరం: కరీంనగర్ నుంచి ఇల్లంతకుంట మండలం పొత్తూరు, గన్నేరువరం మండలం చొక్కారావుపల్లె, గన్నేరువరం, పారువెల్ల, ఖాసీంపేట, మైలారం వరకు నడిచే ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కరీంనగర్ వన్‌డిపో మేనేజర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ప్రతి రోజు రెండుసార్లు వచ్చే బస్సు ప్రజలకు సౌకర్యంగా ఉండేదని, రెండు రోజులుగా నిలిపివేయగా పాఠశాలలు, కళాశాలలు, వివిధ పనుల నిమిత్తం కరీంనగర్, వేములవాడకు వెళ్లే ప్రయాణికులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, బస్సును పునరుద్ధరించి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.

● మత్తుపదార్థాలు–అనర్థాలపై అవగాహన

చొప్పదండి: పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో సోమవారం ఎక్సైజ్ అధికారులు మత్తుపదార్థాలు–అనర్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు గంజాయి, మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని ఎక్సైజ్ ఎస్‌ఐ కె.లక్ష్మణ్ సూచించారు. కరస్పాండెంట్ ఝద్మాకర్‌రెడ్డి, చైల్డ్ వెల్ఫేర్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ సంపత్, స్వప్న, మాలతి, మేడి శంభయ్య, ప్రిన్సిపాల్ సాంబరాజు, పాల్గొన్నారు.

● బ్రహ్మకుమారి సంస్థ సేవలు కొనసాగాలి

హుజూరాబాద్‌రూరల్: బ్రహ్మకుమారి సంస్థ అందిస్తున్న ఆధ్యాత్మిక సేవలు అమోఘమని, వాటిని సమాజ హితం కోసం కొనసాగించాలని మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక అన్నారు. సోమవారం పట్టణంలోని బ్రాహ్మకుమారి సంస్థ భవన రెనోవేషన్ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. సంస్థకు తమవంతు సహాయ సహకారాన్ని అందిస్తామన్నారు.

● కలెక్టర్‌కు ఫిర్యాదు

జమ్మికుంట: పట్టణంలోని వాత్సల్య పిల్లల హాస్పిటల్ వైద్యుడిపై సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు సామాజిక కార్యకర్త గట్టు సాయిరాం ఫిర్యాదు చేశారు. వారం రోజుల క్రితం హాస్పిటల్‌లో జరిగిన ఘటనపై ఇప్పటివరకు జిల్లా వైద్యాధికారులు పట్టించుకోవడం లేదని, లాభార్జనే ధ్యేయంగా ఆసుపత్రులు వ్యవహరిస్తున్నాయని అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.

● మైసమ్మ గుట్ట నుంచి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

గన్నేరువరం: మండలంలోని మైసమ్మ గుట్ట నుంచి కరీంనగర్ వరకు మానేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసినట్లు బ్రిడ్జి సాధన కమిటీ చైర్మన్ సంపతి ఉదయ్‌కుమార్ తెలిపారు..

● బియ్యం అందజేత

మానకొండూర్: మండలంలోని దేవంపల్లి గ్రామానికి చెందిన బిజిలి కనకవ్వ మృతిచెందగా ఆమె కుటుంబాన్ని తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షుడు తిరుపతి సోమవారం పరామర్శించారు. అనంతరం యాభై కిలోల బియ్యం పంపిణీ చేశారు.

● క్షీరాభిషేకం

హుజూరాబాద్‌రూరల్: ప్రజాపాలనలో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించడంతో పాటు ఇంటిని మరిపించేలా కొత్త డైట్‌ను ప్రకటించడం హర్షించదగ్గ విషయమనీ ఎన్‌ఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు ప్రశాంత్‌యాదవ్ అన్నారు. సోమవారం మండలంలోని శాలపల్లి–ఇందిరానగర్ తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి విద్యార్థులతో కలిసి క్షీరాభిషేకం చేశారు. అనంతరం మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు.

● ఇద్దరిపై కేసు

జమ్మికుంట: దళితబంధు పథకంలో మంజూరైన కారును లీజుకు తీసకున్న వ్యక్తి, మరో వ్యక్తికి కుదవ పెట్టగా బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని టౌన్ సీఐ వరంగంటి రవి తెలిపారు. పట్టణంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన గుల్లి శ్యామలకు దళితబంధులో కారు మంజూరైంది. హుజూరాబాద్ మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన కల్లెపల్లి సుకుమార్ కారుకు లీజుకు ఇచ్చింది. కొంత కాలంగా లీజు డబ్బులు ఇవ్వడంలేదని కారు ఇవ్వాలని అడిగితే కుర్రె హేమంత్ వ్యక్తికి సుకుమార్ సుమారు రూ.రెండు లక్షలకు కుదువపెట్టాడని తెలిసింది. శ్యామల ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నామని సీఐ వరంగంటి రవి తెలిపారు.

● ముస్లింలకు శుభాకాంక్షలు

జమ్మికుంట: పట్టణానికి చెందిన మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎండీ సలీం మక్కాకు వెళ్తున్నారు. మక్కా యాత్ర శుభప్రదంగా జరగాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులువెంకన్న, శ్రీనివాస్, నాగేంద్ర సోమవారం శుభాకాంక్షలు తెలిపారు.

● విష్ణుదాస్ గోపాల్‌రావుకు అవార్డు

హుజూరాబాద్‌రూరల్: పట్టణానికి చెందిన డా. విష్ణుదాస్ గోపాల్‌రావుకు అప్రీసియేషన్ సర్టిఫికెట్ కల్చరల్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్‌ను వరల్డ్ రికార్డ్ కోఆర్డినేటర్ కేవీ రమణరావు ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, ఆర్డీవో కె. మహేశ్వర్, కరీంనగర్ ఫిల్మ్ సొసైటీ అధ్యక్షుడు రవించంద్ర చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

● చికిత్స పొందుతూ హెడ్ కానిస్టేబుల్ మృతి

హుజూరాబాద్‌రూరల్: చికిత్స పొందుతూ హెడ్‌కానిస్టేబుల్ సోమవారం మృతిచెందాడు. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాలు..పట్టణంలోని కాకతీయకాలనీ నివాసం ఉంటున్న కొండపల్లి రమేష్ (47)హన్మకొండ జిల్లా సుబేదారి పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్నాడు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఎంజీఎంలో చికిత్స పొందుతూ మృతి చెందాడని, రమేశ్‌కు ఇద్దరు కుమారులు.

● ఎల్‌వోసీ అందజేత

తిమ్మాపూర్: మండలంలోని పొలంపల్లి గ్రామానికి చెందిన బండపెల్లి మల్లేశం అనారోగ్యంతో కరీంనగర్ ప్రైవేట్ దవాఖానాలో చేరాడు. హైదరాబాద్ వెళ్లాలని వైద్యులు సూచించారు. చేతిలో చిల్లిగవ్వకూడా లేకపోవడంతో పరిస్థితిని మాజీ ఎంపీటీసీ బండారి రమేశ్, ఆషిక్ పాషా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే చికిత్సకు రూ.1.70 లక్షల ఎల్‌వోసీ అందించారు. ఆపదలో ఆదుకున్న ఎమ్మెల్యే, రమేశ్‌కు మల్లేశ్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

దళారులతో మోసపోవద్దు



కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ సంపత్, మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు

మానకొండూర్: రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మానకొండూరు విశాల సహకార పరపతి సంఘం అధ్యక్షుడు నల్ల గోవిందరెడ్డి కోరారు. మండలంలోని కొండపలకల, గంగిపల్లి, చెంజర్ల, ఖాదర్‌గూడెం, అన్నారం, సదాశివపల్లి, లింగాపూర్, గ్రామాలలో సోమవారం కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని దళారులతో మోసపోవద్దని, ప్రభుత్వం రైతులకు మద్దతు ధర చెల్లిస్తుందన్నారు.

గన్నేరువరం: రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ అన్నారు. ఖాసీంపేట, పారువెల్ల, పీచుపల్లి, చీమలకుంటపల్లి, గోపాల్‌పూర్, హన్మాజిపల్లె, మైలారం, సాంబయ్యపల్లె, యాస్వాడ, చాకలివానిపల్లె గ్రామాల్లో ఐకేపీ, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.

వీణవంక: కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని పీఏసీఎస్ చైర్మన్ మవురపు విజయభాస్కర్‌రెడ్డి రైతులకు సూచించారు. మండలంలోని పలు గ్రామాలలో ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను చైర్మన్‌తో పాటు డైరెక్టర్లు ప్రారంభించారు.

జమ్మికుంట: కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని మద్దతు ధర పొందాలని పీఏసీఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు అన్నారు. పాత వ్యవసాయ పత్తి మార్కెట్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.